



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 1 ఆగస్టు 2025
పేజీలు 8

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



**2న తూర్పువీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం**

**బందోబస్తు, సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి**

**అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలి**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ అన్సారియా**

దర్శి, మేజర్‌న్యూస్: 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2న దర్శి మండలం తూర్పువీరాయపాలెం విచ్చేయుచున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి దర్శి తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం తూర్పువీరాయపాలెంలో జరుగుతున్నందున, సీఎం విచ్చేయుచున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బారికేడింగ్, విఐపి, పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. ముఖ్యమంత్రి రైతులతో ఇంటరాక్ట్ అవుతు న్నందున సంబంధిత అధికా రులు మరింత శ్రద్ధ తీసుకోవా లన్నారు. ఈ సమా వేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర సాంఘిక మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి తూర్పు వీరాయపాలెంలో పర్యటించి బహిరంగ సభ, హెలీప్యాడ్ కోసం స్థల పరిశీలించి అధికారులకు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.





# దర్శి అభివృద్ధికి సీఎం రాక దోహదం

**ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**

**దర్శిలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలి**

**పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు**

**సీఎం పర్యటనపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమీక్ష**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రాక దోహదపడుతుందని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ ప్రారంభానికి విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు, జనసమీకరణకు గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ లలిత్‌సాగర్‌లు గురువారం వారి నివాసంలో కార్యకర్తలు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కూటమి నాయకులు, కార్యకర్తలు జనసైనికులు యువకులు ఉత్సాహంగా సీఎం పర్యటనలో పాల్గొనాలని మిగతా 6లో

# పర్చూరు ఎస్టీ బాలుర గురుకులానికి సొంత భవనం

**ఎమ్మెల్యే ఏలూరి కృషితో రూ.5.30 కోట్లు మంజూరు చేసిన కూటమి**



పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో పర్చూరు మండల కేంద్రంలో ఎస్టీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు నూతన భవన నిర్మాణానికి 5.30 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత వైసిపి పాలనలో విద్యార్థులు శిథిలావస్థకు చేరిన భవనంతో తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి చొరవతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విద్యార్థులకు ఆధునిక క్లాస్ రూమ్స్ హాస్టల్ బిల్డింగు మరుగుదొడ్లు టీచింగ్ స్టాఫ్ రూమ్స్ ఫర్నీచర్ ఆధునీకరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గత ఐదేళ్లు నిరాదరణకు గురైన గిరిజన గురుకుల పాఠశాలలు, హాస్టళ్లకు పూర్వవైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సొంత భవనాలు లేని హాస్టళ్లు, పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన వసతి పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్యాచరణకు పూనుకుందని చెప్పారు. దీనిలో భాగంగా నూతన తరగతి గదుల నిర్మాణం రూ.1.60 కోట్లు, నూతన హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ.3.19 కోట్లు, ఫర్నీచర్ కొనుగోలుకు రూ.16 లక్షలు, ఆధునీకరణ పనులకు రూ.35 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. విద్యార్థుల కష్టాలకు చెక్ పడనుంది.

# అర్హులైన రైతులకు 'అన్నదాత సుఖీభవ' అందేలా చర్యలు తీసుకోవాలి

**2న 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం**

**పండుగ వాతావరణంలో నిర్వహించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి రైతుకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం అమలుపై గురువారం సచివాలయం నుంచి వివిధ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆగష్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కింద 3174.4 కోట్లను మిగతా 6లో



# రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ఆశయం

**సూర్యప్రతినిధి, బాపట్ల**

రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని వేడుకగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ కింద మిగతా 6లో





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పిజిఆర్ఎస్ పారదర్శకంగా పని చేయాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళీ గురువారం కలెక్టరేట్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం కార్యాలయానికి వచ్చిన ఆయన, అనూహ్యంగా ప్రజా సమస్యల పరిష్కార విభాగం (పీజీఆర్ఎస్) సెల్‌లోకి వెళ్లి అధికారుల పనితీరును తనిఖీ చేశారు. కంప్యూటర్ వద్ద కూర్చొని పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులకు స్వయంగా ఫోన్ చేసి, అమ్మా, నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా మీరు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం



అయ్యిందా అంటూ వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలి, అధికారుల పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టు కోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.



## దివ్యాంగుల సమావేశం జయప్రదం చేయండి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎన్జీవో అసోసియేషన్ భవనంలో ఈనెల 2 న శనివారం జరగనున్న దివ్యాంగుల సమావేశం జయప్రదం చేయాలని జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు కోరారు. మండలం లోని దివ్యాంగులందరూ ఈనెల 2న బాపట్ల పట్టణంలోని ఎన్జీవో అసోసియేషన్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరగనున్నదని మండలంలోని దివ్యాంగులందరూ తప్పక హాజరవ్వాలని జనసేన దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు కోరారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ గెలుపుకు కృషి చేసిన దివ్యాంగులందరూ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయుటకు మండలంలోని దివ్యాంగులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశానికి రాదల్చినవారు 93 98 31 66 84, 80 19 94 90 12 (కోకి రాజ శేఖర్) నంబర్లకు సంప్రదించమని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు పవన్ పాల్ సుబ్బారావు సుధాకర్ రవీంద్ర సుబ్బారావమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు రఫీ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మహమ్మద్ రఫీ చలనచిత్ర నేపద్య గాత్రానికి ఒక నిఘంటువు అని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. బాపట్ల జమేదార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన మహమ్మద్ రఫీ 45వ వర్ధంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మహమ్మద్ రఫీ పదండి ముందుకు, భలే తమ్ముడు, తల్లా? పెళ్లామా? ఆరాధన, అక్బర్ సలీం అనార్కలి వంటి తెలుగు చిత్రాలలో కూడా పాటలు పాడి తెలుగు సంగీత ప్రియులను కూడా రంజింప చేశారని అన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ మొహమ్మద్ రఫీ దాదాపు 17 భాషలలో పాటలు పాడారని అన్నారు. ఈ సభలో రావూరి నరసింహ వర్మ, మర్రి మాల్యాద్రి రావు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కే కాళిదాసు తదితరులు రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



## వెల్లటూరు పాఠశాలలో ప్రాజెక్టు వర్క్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాజెక్ట్ వర్క్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణ కుమారి తెలిపారు. గురువారం పాఠశాలలో ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు వర్క్ లో భాగంగా ఏడో తరగతి విద్యార్థిని,విద్యార్థులచే సూర్య కుటుంబం అనే ప్రాజెక్టును విద్యార్థులచే నిర్వహించబడిందన్నారు. గ్రహాలుగా,సూర్యుడిగా వాటి యొక్క పనితీరును కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థిని విద్యార్థులు వివరించడం జరిగిందని,ప్రాజెక్ట్ వర్క్ వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో సమిష్టి కృషి,సహకార భావం,విద్యార్థుల్లో పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు,ఎస్టేట్ బాబు,శివరామకృష్ణ, కుటుంబరావు, వెంకటస్వామి, శైలజ,ఆశాలత,తదితరులు పాల్గొన్నారు.

## మండల వీఆర్వో సంఘం అధ్యక్షులుగా కాళీకృష్ణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులుగా భట్టిప్రోలు వీఆర్వో గా పనిచేస్తున్న పెనుమూడి కాళీకృష్ణ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికలలో సంఘం గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ పుల్లయ్య ఎన్నిక కాగా,కార్యదర్శి సిహెచ్ రవి,మహిళా కార్యదర్శిగా ఎన్ లక్ష్మి,కోశాధికారిగా ఎల్ సురేష్ లు ఎన్నికయ్యారు.ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు వీఆర్వోలు,మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది అభినందించారు.

## ఉపాధ్యాయురాలి పదవీ విరమణ సభ





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఏవివి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న కళ్యాణి కి గురువారం పాఠశాల ఆవరణలో పదవి విరమణ సభ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాభి వర్ధిని సంఘం కార్యదర్శి పులిపాక రఘురాం, ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి హరినాధ మురళి మాట్లాడుతూ 33 సంవత్సరాలు ఈ పాఠశాల లో జీవ శాస్త్రం, ఆంగ్లము బోధించి విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషిచేసిన కారుమంచి కళ్యాణి సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది అందరి మన్ననలను పొందారని కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారులు నిరంజన్, ప్రసాద్ లు కళ్యాణి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్యవతి మాట్లాడుతూ కళ్యాణి పాఠశాల విడిచిపెట్టి వెళ్లడం బాధాకరంగా ఉందన్న భావం వ్యక్తం చేశారు. కళ్యాణి ని ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాభి వర్ధిని సంఘం యాజమాన్యం, పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాళిదాసు జీవితం స్ఫూర్తిదాయకం: ఏజీ ఏడి కోటేశ్వరరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాధవపెద్ది కాళిదాసు త్యాగనిరతి, సేవాతత్పరత నేటి తరానికి ఆదర్శప్రాయమని వ్యవసాయ కళాశాల ఇన్చార్జి ఏడి డాక్టర్ ఎస్ ఆర్ కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులో ఏర్పాటు చేయబడిన కాళిదాసు విగ్రహాన్ని ఏడి ఆవిష్కరించారు. కాళిదాసు నీతి, నిజాయితీ, నిస్వార్ధపరత్వం మనందరికీ స్ఫూర్తినిస్తాయని ఆయన వివరిం చారు. అటువంటి వ్యక్తులు నేటి సమాజంలో అరుదుగా కనిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాళిదాసు కోడలు మాధవ పెద్ది నిర్మల, మనుమడు కాళిదాససాయి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, ప్రముఖ న్యాయవాది విన్నకోట సత్యప్రసాద్, విశ్రాంత అధ్యాపకులు శ్రీనివాస శర్మ, విజయకుమార్, చిత్రకారుడు జీ వి, సాహితీ భారతి అధ్యక్షుడు నరసింహ వర్మ, రచయిత మల్లికార్జున, బందా బాబు,మానం అప్పారావు, కరణం రవీంద్ర, పొగడదండ హరిబాబు, మల్లికార్జున రావు,బండికళ్ల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాల్వకు మరమ్మతులు చేపట్టండి: వరికూటి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నుండి గూడవల్లి గంగోలు వరకు ప్రవహించే మురుగు కాలువ(కనగాల అప్ ల్యాండ్)కు మరమ్మత్తులు చేపట్టి, మాగాణి భూమి రైతులను ఆదుకోవాలని వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోకబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మురుగు కాలువలో ఆయన పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులతో కలసి జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువ పూర్తిగా తూటి కాడ,గుర్రపుడెక్క ఆ కుతో అలుముకు ని ఉన్న నేపథ్యంలో గత 19వ తేదీన మురుగు కాలవను సందర్శించడం జరిగిందని, అప్పటి నుండి కూటమి ప్రభుత్వం దాన్ని తొలగించేందుకు ప్రయత్నాలు చేయకపోవడంతో నేడు జల దీక్ష చేపట్ట వలసి వచ్చిందన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక రైల్వేగేటు వద్దనున్న వైయస్సార్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న రేపల్లె డ్రైనేజీ కాలువలోని తూటికాడను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చిన పిదప ధర్నాను విరమించారు. భక్తుగోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, కౌతరపు పద్మా వతి,పడమట శ్రీనివాసరావు, గోపాలం రాము, దాసరి కిరణ్ బాబు,కుందేటి రమేష్, ఎం ఏ రెహమాన్, మండల కో-ఆప్షన్ సభ్యులు నబి, వేల్పూరి చిన్నారి,మద్దుల గిరి, కౌతర పు శ్రీనివా సరావు, వేల్పూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## పృథ్వీకి విద్యాశ్రీ సమ్మన్-2025 పురస్కారం

నగరం, మేజర్‌న్యూస్: పంజాబీ సభ మాస్కో, రష్యా-నేపాల్ సంస్కృతి విశ్వవిద్యాలయం, ఖాట్మండ్‌లోని వాల్మీకి విద్యాపీఠం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆంధ్ర యూనివర్శిటీ హిందీ విభాగం పరిశోధక విద్యార్థి కర్రా పృథ్వీకి విద్యాశ్రీ సమ్మన్-2025 పురస్కారం అందజేశాయి. ఇటీవల "భారతీయ జ్ఞానపరంపరలో జీవన విలువల ఆవశ్యకత" అనే అంశంపై పృథ్వీ పరిశోధనా వ్యాసం సమర్పించగా దానికి ఉత్తమ ప్రాధాన్యత సంతరించుకుంది. మండల పరిధిలోని న్యూ అంబేడ్కర్ నగర్ గ్రామానికి చెందిన పృథ్వీకి అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం రావటంతో ఆంధ్ర యూనివర్శిటీ గౌరవ ఆచార్యులు విశ్వకళా పరిషత్ చైర్మన్ పద్మశ్రీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, హిందీ విభాగ అధ్యక్షుడు ఆచార్య నల్లా సత్యనారాయణ, సన్నిహితులు పలువురు పృథ్వీని అభినందించారు.



## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం డివిజన్ స్థాయి సైన్స్ టీచర్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇన్స్పైర్ మనక్ 2025-26 స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మార్కాపురం వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు మక్కువ పెంచే విధంగా సృజనాత్మకమైన పర్యావరణ హితమైన నిత్య నూతనత్వంతో కూడిన సామాజిక సమస్యలకు చక్కటి పరిష్కారం సూచించే విధంగా నూతన ఆవిష్కరణలను ప్రోత్సాహించి విద్యార్థుల ప్రాజెక్టులు రూపకల్పనలో మార్గదర్శనం చేయాలి అని ఈ దిశగా ప్రోత్సహిస్తూ ఇన్స్పైర్ మనక్ నామినేషన్లు ప్రతి పాఠశాల ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలలో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ కోరారు. మరో ముఖ్య అతిథి జాతీయ స్థాయి సైన్స్ అవార్డు గ్రహీత, జాతీయ ఎన్విరాన్మెంటల్ కో ఆర్డినేటర్ తంగిరాల నాగ జగన్నాథ్ మాట్లాడుతూ తనకు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి కె.శర్వాణి, రిసోర్స్ పర్సన్స్ రవికాంత్, రాము, డివిజన్ పరిధిలోని ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూ.2.60 కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం

**నీటి పన్ను పెంపును తగ్గిస్తూ, 13 అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం**





చీమకుర్తి, మేజర్‌న్యూస్: డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 23 పనులకు రూ.2.60కోట్లకు చీమకుర్తి మున్సిపాలిటీకి ఎలాంటి అభ్యంతరం లేదని( నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) తెలుపుతూ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 23 పనులను పరిపాలన సౌలభ్యం కోసం 3 ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. గతంలో నీటి కుళాయి పన్ను రూ.20 చెల్లించుకున్న దానిని రూ.100 పెంచి అమలు చేయడంతో, నీటి పన్ను అధికంగా ఉన్నదని వివిధ వార్డు ప్రజలు నుండి ఫిర్యాదులు రావడంతో, కౌన్సిల్లో చర్చ జరిగి రూ.50వరకు తగ్గిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపారు. అనధికార లేఔట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని, వాటి విధివిధానాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శారద తెలిపారు. కౌన్సిల్ సమావేశ సమాచారాన్ని విలేకరులకు ఎందుకు తెలియజేయలేదని కౌన్సిలర్ అడిగిన ప్రశ్నకు ప్రక్కనే ఉన్న టీడీపీ మహిళ కౌన్సిలర్లు తమకే బుధవారం రాత్రి అజెండా ఇచ్చారని తెలపటం గమనార్హం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ రాజు, అకౌంటెంట్ రత్నాకర్, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి మానవహక్కుల దినోత్సవం: తహసీల్దార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతుల కల్పన అదేవిధంగా రెవెన్యూ,భూసమస్యల పరిష్కారానికి ప్రతినెల చివరిరోజున మానవహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఉపయోగించుకోవాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ ఎస్టీకాలనీ నందు మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీకాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు తమకు ఇంటి నివేశన స్థలాల పట్టాలు ఇప్పించి నివాసగృహాలు మంజూరు చేయాలని జీవనోపాధికి అవకాశం కల్పించేలా భూమిని మంజూరు చేయాలని ఇతర పలుసమస్యలను అధికారుల దృష్టి తీసుకువచ్చారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలతో సమావేశం నిర్వహించేలా ప్రతినెలా మానవహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రజల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల ఇఓపిఆర్డీ రమణయ్య, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మండల క్షేత్ర సహాయకుల సంఘం నూతన కార్యవర్గం స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో గురువారం ఏకగ్రీవంగా ఏర్పాటయింది. అధ్యక్షులుగా మన్నెం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా సిరిపురపు పిచ్చయ్య, కార్యదర్శిగా పందిటి వెలుగొండయ్య, కోశాధికారిగా గుంటకల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా కె.ఆంజనేయులు, ఆర్గనైజర్ ఆంధ్రా నరసింహారావు, గౌరవాధ్యక్షుడుగా సిరుగురి పేరయ్య, ప్రధాన కార్యదర్శిగా యద్దనపూడి ఆశిష్ కుమార్,గౌరవ ఉపాధ్యక్షులుగా కొక్కెర వెంకటేశ్వర్లు, ఉప ప్రధాన కార్యదర్శిగా శాతరాశి సత్యనారాయణలతో పాటు పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీఓ బులెన్‌రావు, ఈసీ ఆచారి,టీఎలు నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు మన్నం శ్రీనివా సులు మాట్లాడుతూ సమస్యల కోసం అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.

## చీమకుర్తిలో 15 అనధికారి లే అవుట్లు

**రెగ్యులరైజేషన్ చేసుకోవాలని టిపివో శారద విజ్ఞప్తి**

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 15 అనధికార లే ఔట్లు లో ఉన్నాయని, రెగ్యులరైజేషన్ చేసుకోవాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శారద విజ్ఞప్తి చేశారు. అనధికార లేఔట్ల వివరాలు 1. సిపిఎస్ స్కూల్ గ్రౌండ్ వెనుక, సర్వేనెంబర్ 109లో 1 ఎకరం., 2. గంగవరం రోడ్డు, సర్వేనెంబర్ 442లో 3 ఎకరాల 1 సెంటు., 3. వాసవి నగర్, సర్వేనెంబర్ 303/6 లో 1 ఎకరం 4 సెంట్లు., 4.గురుకుల బాలికల పాఠశాల వెనుకవైపు, సర్వేనెంబర్ 451 లో 1 ఎకరం 4 సెంట్లు., 5. సిద్ధా నగర్ గరికమెట్ట, సర్వే నంబర్లు 453,454,455లో 1ఎకరం 1సెంటు.,6.గరికమెట్ట, సర్వే నంబర్ 272,299 లో 7 ఎకరాల 6 సెంట్లు., 7. శిద్దా ఆయిల్ మిల్లు దగ్గర, సర్వే నంబర్ 340, 342 లో 1 ఎకరం 4 సెంట్లు., 8. బి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ వెనుక, సర్వే నంబర్ 65/1 లో 1 ఎకరం 35 సెంట్లు., 9. కె. వి. పాలెం రోడ్, సర్వే నంబర్ 94 లో 2 ఎకరాలు., 10.తూర్పు బైపాస్, సర్వేనెంబర్ 39/1లో 1 ఎకరం 57 సెంట్లు., 11. కె. వి. పాలెం రోడ్, సర్వేనెంబర్ 92,93లో 2 ఎకరాలు., 12. ముప్పవారి పాలెం డొంక రోడ్డు, సర్వేనెంబర్ 112లో 1 ఎకరం., 13. కె.వి.పాలెం రోడ్డు, సర్వేనెంబర్ 76/2ఏ, 76/3ఏలో 5 ఎకరాల 62సెంట్లు., 14. హరిహర క్షేత్రం, సర్వేనెంబర్ 11,13/1 లో 2 ఎకరాల 3 సెంట్లు., 15. ముప్ప వారి పాలెం డొంక రోడ్డు, సర్వే నంబర్ 187 లో 3 ఎకరాల 5 సెంట్లు ఉన్నాయన్నారు. ఎల్. ఆర్. ఎస్., లేఅవుట్ రెగ్యులరైజేషన్‌స్కీం ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుందన్నారు. ప్లాట్లు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు టిపిఓ శారద తెలిపారు.

# వీరరామాపురంలో పిచ్చి కుక్క స్వైరవిహారం, పలువురికి గాయాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని వీర రామాపురం గ్రామంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. వీరరామాపురం గ్రామంలోని ఆలా శివ నాగరాజును గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద పిచ్చి కుక్క కరిచింది. అతనితోపాటు ఉన్న గ్రామంలోనీ గోన ఇస్మాయిల్ ఆ కుక్కను రాయితో కొట్టి తరిమి ఆలా శివ నాగరాజుకు ప్రథమ చికిత్స చేశారు. ఆ చోటును శుభ్ర పరిచి వైద్యం చేశాడు. ఆలా శివ నాగరాజును ఇంటికి తీసుకొని వెళ్లి అతనికి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఇంటికి వెళ్ళాడు.ఇంటికి వచ్చిన తర్వాత తన దొడ్డిలో కూరగాయలు కోయుటకు వెళ్లగా ఆ సమయంలో అక్కడకు వచ్చిన పిచ్చికుక్క అతనిపై ఆకస్మికంగా దాడి చేసింది. కంటిపైన ముఖం పైన అరచేతి నీ కరిచింది. చిటికెన వేలిని తినేసింది.గోన ఇస్మాయిల్‌ను 108లో తరలించి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నారు. గ్రామంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని గొర్రెలపై దాడి చేసి చంపుతున్నాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి కుక్క గ్రామంలోని కుక్కలను కూడా కరిచింది. ఆ కుక్కలకు కూడా పిచ్చి పట్టే పరిస్థితి ఉందని అధికారులు ఆ కుక్కలను పట్టేచే వారికి చెప్పి గ్రామంలో జీవాలను ప్రజలను వాటి నుంచి రక్షించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయాన్ని వీర రామాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్‌కి తెలుపగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పెన్షన్ డబ్బు మాత్రమే కాదు

**పార్టీ గౌరవం కూడా ఇంటికి తీసుకెళ్లాలి**

**పెన్షన్ పంపిణీలో నాయకులందరూ పాల్గొనాలి**

**పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు**



పామూరు, మేజర్‌న్యూస్: పెన్షన్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భరోసా ఒక వృద్ధురాలికి వెచ్చిన బిడ్డ ప్రేమలా ఉంటుంది. ఆ ప్రేమను సరైన సమయంలో సరైన చేతులతో అందించాల్సిన బాధ్యత మనదే అందుకే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు భాగస్వామి కావాలి అని టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశాలతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచన మేరకు నేడు జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల పరిధిలోని ప్రతి సచివాలయ పరిధిలో సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు.

## జిఎల్.పురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని జి.ఎల్.పురం గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు ప్రతి నెల చివరి వారం జరిగే పౌరహక్కుల దినోత్సవం ప్రోగ్రాం చీమకుర్తి మండల తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులు గురించి వివరించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి సుబ్బారావు సచివాలయ సిబ్బంది స్థానిక ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో ఘనంగా అనిల్ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్ : టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వనాధపురంలోని భవిత పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో ఆయన భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం భవిత పాఠశాలలోని విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్, యువ నాయకులు వరికుంట్ల నిరంజన్ , ఎంపీడీవో శోభన్ బాబు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శ్రీనివాసులు, వరికుంట్ల వినోద్, సి ఆర్ పి ఈ కిరణ్ మై,భవితా పాఠశాల ఉపాధ్యాయులు పి రమాదేవి, షేక్ షాజిదా బేగం, భవిత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణమాదిగ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు అరుంధతి నగర్‌కు చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు గర్నిపూడి సుబ్బారావు కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గురువారం పరామర్శించారు. సుబ్బారావు ద్వితీయ కుమారుడు నీరజ్ ఆకస్మికంగా మృతి చెందడంతో సుబ్బారావు కుటుంబం తీవ్ర దుఃఖంతో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న కృష్ణ మాదిగ సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి, నీరజ్ మృతి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు కృష్ణ మాదగ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

నల్ల బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉండి చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లపై అధికారులతో కలెక్టర్ జె. వెంకట మురళీ మంగళవారం ఆరా తీశారు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ కంపెనీలు కొనుగోలు చేస్తున్న పొగాకు రకాలపై కలెక్టర్ రేట్ ప్రాంగణంలో పొగాకు రకాలను పరిశీలించారు. రైతుల నుంచి మార్క్‌ఫెడ్ నాణ్యమైన పొగాకును కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో రూ.40 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ కొనుగోళ్లు జరిగినట్లు కలెక్టర్ వెల్లడించారు. తొలి దశలో 14,800 టన్నుల కొనుగోలు లక్ష్యంగా ఉండగా, ఇప్పటికే 5,000 టన్నుల కొనుగోలు పూర్తయిందన్నారు. చిన్న, సన్న కారు రైతులు సుమారు 3వేల మంది తమ పొగాకును విక్రయించారని తెలిపారు. త్వరలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి అపో



హలకు గురికావద్దని సూచించిన కలెక్టర్, రైతులు పండించిన చివరి ఆకు వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో వెల్లంపల్లి, పొదిలి కొనుగోలు కేంద్రాల్లో కూడా బ్లాక్ బర్లీ కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోళ్లు జరుగుతున్నట్లు తెలిపారు.

# పి4 లక్ష్యాలను చేరుకోవాలి: సిఎస్ విజయానంద్

సూర్య ప్రతినిధి బాపట్ల

బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పేర్కొన్నారు. గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, నీటిపారుదల సమస్యల పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలెక్టర్ కార్యాలయం నుండి హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అన్న క్యాంటీన్లో, భోజనం యొక్క నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రేపల్లె, అద్దంకి,చీరాల మున్సిపల్ కమీషనర్లతో సమన్వయం చేసు కొని అన్న క్యాంటీన్ల నిర్వహణను, ప్రజా స్పందనను మెరుగుపరచాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలోని నీటిపారుల శాఖకు సంబం



ధించి 18 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, 22 పంచాయతీరాజ్ కు సంబంధించి ట్యాంకులు, బాపట్ల అర్బన్‌లో ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 131 త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయని వాటి మరమ్మత్తులు, పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నీటి పారుదల శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షోరూం రాజు, డి ఆర్ డి పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్సీ మురళీకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ కంచి కామాక్షమ్మ వారి శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం ఏడవ రోజు గురువారం కాగిత కామేశ్వరరావు -నాగమణి దంపతుల గృహంలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బుర్లే అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు చంద్రశేఖర అష్టకం మూక పంచశతి నందలి పాదారవింద శతకము పారాయణ ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూకామాక్షి అమ్మవారి అనుగ్రహం పొందిన వారు రాజులు ఉన్న మరియు కవులు ఉన్నారు.కంచి క్షేత్రములో ఏ మతం వారు ఊరేగింపుకు వెళ్లిన ప్రదక్షిణ చేసి వెళతారు.అంతా శక్తివంతమైనది. కంచిలో దుర్వాస మహర్షి నిర్ణయించిన విధముగానే ఉత్సవములు పూజలు జరుగుతా యన్నారు.ఈ కార్యక్రమం లో మార్టూరు గృహలక్ష్మి, బుర్లె హేమపద్మ, ఎండూరు సూర్యప్రభ శశికళ మద్దుల తూనుగుంట్ల శ్రీవాణి, వాసి రుక్మిణి,మానేపల్లి ప్రసన్న లక్ష్మి,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# క్వాంటం రీసెర్చ్‌పై క్విస్, క్యూరేస్ మధ్య ఒప్పందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, కొత్త ఆవిష్కరణలు చేసి, దాని తాలుకూ రిసెర్చ్ సెంటర్లను నెలకొల్పడంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుంది. ధీనిలో భాగంగా ప్రస్తుతం ఎమర్జింగ్ టెక్నాలజీ అయినటువంటి క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే విధంగా న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ క్వాంటం రిసెర్చ్ సెంటర్ "క్వాంటం రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్'తో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుంది. క్వాంటం కంప్యూటింగ్, పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఏఐ ఇంటిగ్రేషన్ తదితర అంశాల్లో సంయుక్తంగా పరిశోధన చేసేందుకు రెండు సంస్థలు మధ్య ఎంవోయూ జరిగినట్లు



విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, రవాణా, రక్షణ, సైబర్ భద్రత తదితర రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ క్వాంటం పరిశోధనల ద్వారా పరిష్కరాలు తీసుకురావచ్చు. ఈ ఒప్పందం ద్వారా క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు వేగవంతం కావడం, క్వాంటమ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ నెలకొల్పడం లాంటివి సాధ్యం అవుతాయని. అంతేకాకుండా అధునాతన క్వాంటం పరికరాల తయారీ, విద్యార్థులకు క్వాంటప్ టెక్నాలజీలో ఇంటర్న్ షిప్‌లు, పీహెచ్‌డీ స్కాలర్ల పరిశోధనకు మార్గం సులభం కానుంది. క్యూరేస్‌తో ఒప్పందం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఎంవోయూ చేసుకోవడంపై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నూతన టెక్నాలజీని అందించడంలో క్విస్ ఎప్పుడూ ముందే ఉంటుందని, ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని క్విస్ ఇంజినీరంగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ అది అని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని పరిశీలించిన మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లెపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని మత్య శాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ గురువారం హార్బర్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 లోనే హార్బర్ మంజూరు అయిందని స్థలం కేటాయింపుల్లో సమస్యల వల్ల నిలుపుదల అయిందని అన్నారు. సుమారు 400 కోట్ల రూపాయలు తో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రంగం సిద్ధం అయిందని తెలియజేశారు. గ్రామ పెద్దలు సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫిషింగ్ హార్బర్ వల్ల వచ్చే లాభాల గురించి అవసరాల గురించి తెలియజేసారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పడితే పెద్ద పడవలు వస్తాయని దాని ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అలాగే మత్స్యకారుల స్థితిగతులు మారుతాయని తెలియజేశారు.



పెద్ద పడవలు సబ్సిడీ ద్వారా కూడా అందించే అవకాశం ఉందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ కావాలంటే స్థలం కావాలి దానికి అందరూ సహకారం అవసరమని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి సోనో బోట్లు మా సంపదను కొల్లగట్టుకు వెళ్తున్నాయని ఆయన దృష్టికి మత్స్యకారులు తీసుకువెళ్లగా ఆయన స్పందిస్తూ డ్రోన్ కెమెరా లతో వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామంలో సుమారుగా 350 పడవలు జీవనం కొనసాగిస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయన మత్స్యకారులని అడిగి సంపద ఎలా వస్తుందని, ఎక్స్పోర్ట్, అమ్మకాలు కొనుగోలు గురించి ఆరా తీశారు. మరో వారంలో పూర్తిగా స్థలం ఏర్పాటు గురించి సంబంధిత అధికారులతో చర్చించి స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండి నాగేష్, జాయింట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఏడిఇంచార్జ్ ఎస్ శ్రీనివాసరావు, భాస్కర్ ,ఎఫ్డిఓ ఆషా,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరకుమార్ ,సర్వేయర్ సుధీర్ బాబు , మత్స్య శాఖ యూనియన్ అధ్యక్షులు పేరయ్య, శ్రీను ,జకరయ్య, ఎంపిటిసి నరసింహారావు, గ్రామ పెద్దలు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# జాండ్రపేటలో చేనేత కార్మికుల ర్యాలీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చేనేత దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని జాతీయ చేనేత నాయకులు డాక్టర్ మాచర్ల మోహన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం ఉదయం చీరాల మండలం జాండ్రపేటలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యామండపంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత వర్క్ షాప్‌లో పాల్గొని ఆయన ప్రసంగించారు. 1921 లో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వర్తక వ్యాపార కేంద్రమైన కలకత్తాలోని ఎలిఫెంట్ స్టోన్ బిల్డింగ్ వద్ద విదేశీ మాంచెస్టర్ వస్త్రాలను, స్వదేశీ పవర్ లూమ్ మిల్ వస్త్రాలను దహనం చేసి జాతీయ చేనేత ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాత్మా గాంధీ పిలుపునిచ్చారని మాచర్ల మోహన్ రావు గుర్తు చేశారు. చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టు లాంటి జి.ఎస్.టి వలన తీవ్ర మార్కెట్ సంక్షోభం ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమపై ప్రస్తుతం ఐదు శాతం గా ఉన్న జీఎస్టీ వచ్చే సెప్టెంబర్ నుండి 12 శాతం జీఎస్టీ పన్ను పెంచుతున్నట్టుగా జీఎస్టీ కౌన్సిల్



బహిరంగంగా ప్రకటించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమను చూపడం లాంటిదని మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్రం ప్రస్తుతంలో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలం టే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కనీసం 1000 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవన హేమ సుందర రావు, గుంటూరు మల్లికార్జున్, సజ్జా శ్రీనివాస రావు, వావిలాల దాశరథి, మునగాల వెంకటేశ్వర్లు, ఓరు గంటి రెడ్డి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మేడిపోయిన వెంకటరెడ్డి తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సమస్త వారిచే నిర్మించిన ఆరో ప్లాంటును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదగా ప్రారంభ కార్యక్రమం జరుగుతుంది. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తేదీజరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి



పాల్గొనాలని తెలియచేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు మహిళలు అందరూ ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటెర్నేషనల్ వైస్ చైర్మన్ గంటా వెంకట సుబ్బారెడ్డి హాజరౌతున్నారు. మండలం లోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## నూతనంగా నిర్మించిన ఆక్విడెక్ట్ ప్రారంభం నేడు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ఛానల్‌కు, భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై రూ 10.75 కోట్లతో నిర్మించిన చెప్తాను శుక్రవారం ప్రారంభించినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్, వేమూరు శాసనస భ్యులు నక్కా ఆనందబాబు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్‌లు పాల్గొని ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.







# ఘనంగా వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే కందుల, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసిన అనిల్

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, అభిమానులు

పొదిలి మేజర్ న్యూస్: రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన అభిమానుల సమక్షంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్‌లో వరికుంట్ల అనిల్ భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల అనిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనిల్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణా సంచాలు కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర రైతుసంఘ నాయకుల ఆవులూరు ఎలమంద, మున్సిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్,మార్కాపురం ఏఎంసి చైర్మన్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు రోళ్ల శీను ,సోమిశెట్టి శ్రీదేవి, షహనాజ్ బేగం, వెలుగొండ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాష, చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మాదాలవారిపాలెం అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తానికొండ వెంకట్రావు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, కల్లూరు సోమయ్య, గుట్లగంటి సర్పంచ్ పెరికె సుఖదేవ్, ముని శీను, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, అల్లా బక్షూ, షేక్ కాలేషా, షేక్ మస్తాన్ భాష, షేక్ జహీర్, షేక్ అహ్మద్, షేక్ మహబూబ్ సుభాని, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ వార్డు సభ్యులు వెలుగోలు వెంకటేశ్వర్లు, టెంట్‌హౌస్ రాము, షేక్ మెహరున్నిసాబేగం, కిరణ్‌పై నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగులదిన్నె 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు





పెద్దారవీడు, మేజర్ న్యూస్ మండలంలోని ఏనుగుల దిన్నెపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వచ్చిన విషయాన్ని మంచానికే పరిమితమైన ఓ పెద్దాయన తెలుసుకుని ఎరిక్షన్ బాబుని చూడాలని కోరగా నాయకులు వెంటనే ఎరిక్షన్ బాబుకి సమాచారం అందించారు. దీంతో వీధి చివరన ఉన్న ఆ పెద్దాయన వద్దకు వెళ్లి అయన బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఎరిక్షన్ బాబు. గత వైసీపీ ప్రభుత్వంలో 5వేలు మాత్రమే పింఛన్ ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15వేల రూపాయల పింఛన్ అందిస్తున్నారని, తన ఇంటి కుటుంబ పోషణకు ఆర్థిక సహకారంతో వెలుగులు నింపారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆ పెద్దాయన ధన్యవాదములు తెలపాలని ఎరిక్షన్ బాబుని కోరారు. మీ క్షేమమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఏ సహాయ సహకారాలు కావాలన్న కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎరిక్షన్ బాబు ఆ కుటుంబానికి భరోసా అందించారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైకు వీడ్కోలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: దర్శి డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మహబూబ్ బాషా ఉద్యోగ విరమణ పొందారు. గురువారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ ఎస్సై మహబూబ్ బాషా సుదీర్ఘంగా 41సంవత్సరాలపాటు పోలీసుశాఖలో విధులు నిర్వహించినట్టు తెలిపారు. సర్వీసు సమయంలో అనేక ఒడిదుడుకులు, అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు కుటుంబ బాధ్యతలు సమానంగా నిర్వహిం చడం గొప్ప విషయమన్నారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసుశాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామి రెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గృహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం, డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు. మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు ముందుస్తుగా గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియమించాలన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము గోపాలరావు ఉద్యోగ విరమణ

## ఘన వీడ్కోలు పలికిన ఎస్సీ కార్పొరేషన్ అధికార బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ కార్పొరేషన్‌లో సుదీర్ఘంగా 40 సంవత్సరాలుగా డ్రైవర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కొమ్ము గోపాలరావుకు ఎస్సీ కార్పొరేషన్ అధికార సిబ్బంది ఘనంగా సత్కరించారు. పుష్ప గుచ్ఛం, శాలువా కప్పి ఘన ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొర్రా అర్జునాయక్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. నరసింహారావు, ఏఈఓ శ్రీనివాస్ కుమార్, సహచర సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు.



# లో గ్రేడ్ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

## వెయ్యి కోట్లు కేటాయించి రైతులను ఆదుకోవాలి

### పొగాకు ఆర్ఎం కార్యాలయం వద్ద రైతుల ధర్నా




ఒంగోలు, మేజర్‌న్యూస్ : లో గ్రేడ్ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేసేందుకు చొరవ చూపాలని పలువురు డిమాండ్ చేశారు. గురువారం పొగాకు బోర్డ్ ఆర్ ఎం కార్యాలయం వద్ద లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు రూ 1000కోట్లు కేటాయించాలని, క్వింటా రూ 20వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు జయంతి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు కారణంగా వర్జినియా పొగాకు రైతులు పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కంపెనీలు, బోర్డు సూచనలకనుగుణంగా సాగు చేసిన రైతుకు సరైన దిగుబడులు రాక, గిట్టుబాటు ధర లభించక, వేలం కేంద్రాల్లో కొనుగోళ్లు జరక్క తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు వల్ల బేరన్ కు 5నుంచి, రూ 6 లక్షలు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. జయంతి బాబు మాట్లాడుతూ గత సంవత్సరం 140 మిలియన్ కిలోలు కొనుగోలు చేసిన యంత్రాంగం ఈ ఏడాది మరో 40 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చినందునే సాగు చేసారని,బోర్డు చైర్మన్ 240 మిలియన్ కిలోలుగా వక్రీకరించినట్లు ఆరోపించారు కేవలం సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. బోర్డుచైర్మన్ ఇడి కంపెనీలకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, నాయకులు కిలారి పెద్దబ్బాయి, కరిచేటి హనుమంతరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు,చిలుకూరి వెంకట్రావు, పోలవరపు జనార్దన్‌రావు, దాసరి ఆంజనేయులు, నార్నేచెంచయ్య, మొలకలపల్లి కోటేశ్వరరావు, చెరుకూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు గుణపాఠం చెప్పిన న్యాయమూర్తి

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో హాజరైన పది మంది వ్యక్తులు
- కమ్యూనిటీ సేవగా మూడు రోజులు కోర్టు శుభ్రతకు ఆదేశాలు
- న్యాయమూర్తి నిర్ణయానికి బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు



చీరాల, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉన్నప్పటికీ శిక్షను సామాజిక స్ఫూర్తితో వినూత్నంగా విధిస్తూ చీరాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె కాత్యాయని న్యాయవాద, అన్ని వర్గాలను ఆకట్టుకునే తీర్పు గురువారం ఇచ్చారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీసులకు పట్టుబడి గురువారం కోర్టుకు హాజరైన పదిమంది మందుబాబులకు ఆమె కమ్యూనిటీ సేవగా కోర్టు ప్రాంగణంలో మూడు రోజుల పాటు సమయపాలన పాటిస్తూ శుభ్రత పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయం పై కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 30న చీరాల పట్టణ పోలీసు శాఖ నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో సుమారు పదిమంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుబడినట్లు ఆయన తెలిపారు.కేసు విచారణ నిమిత్తం చీరాల కోర్టులో హాజరైన వారిలో పలువురు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని న్యాయమూర్తికి విన్నవించగా, వారి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు పునరుద్ధరణలో భాగంగా కమ్యూనిటీ సేవను విధించే దిశగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ మేరకు వారంతా కోర్టు ప్రాంగణాన్ని మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ శుభ్రంగా ఉంచాల్సి ఉంటుందని ఆమె ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. అయితే సమయానికి హాజరుకాని వారికి జరిమానాతో పాటు 15 రోజుల జైలుశిక్షను కూడా విధిస్తామని అంతే కాకుండా మళ్లీ ఇలాంటి చర్యకు పాల్పడినట్లయితే మూడు నెలల వరకు జైలుశిక్ష తప్పదని న్యాయమూర్తి వారిని హెచ్చరించారు.న్యాయ వ్యవస్థ సామాజిక స్పృహను చాటే విధంగా న్యాయమూర్తి కాత్యాయనీ తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ గుణపాఠంగా నిలుస్తుందని, ఇలాంటి బాధ్యతాయుతమైన తీర్పుల వల్ల సమాజంలో మార్పు తప్పక సంభవిస్తుందని అభిప్రాయపడుతూ బార్ అసోసియేషన్ తరపున న్యాయమూర్తికి అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.

# రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ఆశయం

**మొదటి పేజీ తరువాయి** రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.రైతులను చైతన్య పరచడం ద్వారానే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నింటిలోకి తెస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజలకు బాధ్యతగా సేవలందించేలా వాట్సాప్ గవర్నెన్స్ వస్తుందన్నారు. అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలని సూచించారు. లోపాలు సవరించడానికే రియల్ టైం గవర్నెన్స్ సిస్టం ను ప్రవేశపెట్టామని, పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు, సాగునీటి చెరువులన్నింటిని సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలతో వ్యవసాయ రంగంలో జిడిపి పెరుగుతుందని, ఈ విషయాలపై రైతులకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితా ఆర్ ఎస్ కె లు, సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సందేహాలన్ని నివృత్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియ, సిపిఓ షాలెంరాజు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు 'అన్నదాత సుఖీభవ' అందేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రంలోని 46,85,831 మంది రైతులకు అందించడం జరుగుతుందన్నారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 5 వేల రూపాయలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలను అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హుడైన చివరి రైతు వరకు 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకంను వర్తింపచేయాలన్నారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కార్యక్రమాన్ని జిల్లా, గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను, రైతులను భాగస్వాములను చేయాలన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, విత్తనాలు, ఎరువులు పంపిణీ, 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్', మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాయితీతో సాగులో యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, తదితర అంశాలను రైతులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. నీటి పరిరక్షణ, నీటి నిర్వహణ ప్రధానమైనదని, రాష్ట్రంలో ప్రస్తుతం సగటు వర్షపాతం తక్కువగా ఉన్నందున ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు కలెక్టర్లు సాగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వరలక్ష్మి, మెప్మా పీడీ శ్రీహరి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, డిపిఓ వెంకట నాయుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# దర్శి అభివృద్ధికి చంద్రబాబు రాక దోహదం



**మొదటి పేజీ తరువాయి** పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తొలిసారిగా దర్శి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలకాలని కోరారు. సమయం తక్కువగా ఉన్నందున కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడి వలె చంద్రన్న పర్యటనను విజయవంతం చేయాలన్నారు. దర్శి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను సీఎం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. దర్శి ప్రజలందరూ సీఎం సభకు తరలిరావాలని తెలియజేశారు.

## రేషన్ సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: రేషన్ డీలర్‌లు అందుబాటులో ఉండి రేషన్ సరుకులను సకాలంలో లబ్దిదారులకు అందజేయాలని తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. రేషన్ డీలర్ లు నిర్దేశించిన సమయాల్లో రేషన్ షాపులను తెరచి ఉంచి సరుకులను పంపిణీ చేయాలని, రేషన్ ధరల పట్టికను తప్పనిసరిగా ఉంచాలని, తూకం కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల రేషన్ పంపిణీకి సంబంధించి 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులు, దివ్యాంగులకు 26 తేదీ నుంచి 30 వరకు డీలర్‌ల ద్వారా రేషన్ కార్డుదారుని ఇంటి వద్దనే పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌ను డీలర్‌లు సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వీఆర్వో పీ.చంద్ర శేఖర్‌రావు, డీలర్ లు పిన్నిక రమేష్, ప్రసాదు, గూడా సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## పామూరులో విద్యాకిట్లు, అన్నదానంతో నిలిచిన తండ్రి ప్రేమ

### పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్ నేతృత్వంలో పలువురు టీడీపీ నాయకుల భాగస్వామ్యం

పామూరు, మేజర్‌న్యూస్: తన బిడ్డ జ్ఞాపకం కన్నీటి బిందువుగా కాక, ఆశల దీపంగా వెలగాలి అనే తపనతో టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) తన కుమార్తె బాల సరస్వతి ద్వితీయ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని అనాథ చిన్నపిల్లల ఆశ్రమంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లుతో కలిసి మధ్యాహ్నం చిన్నారులకు అన్నదాన వసతి అందించి, సాయంత్రం విద్యా సామగ్రి కిట్లు పెన్నులు, పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. అనాథ ఆశ్రమంలో బాల సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్ మాట్లాడుతూ బాల సరస్వతి ఇక ఈ లోకంలో లేకపోయినా, ఆమె ఆశయాలు ఈ చిన్నారుల్లో జీవించాలి. చదువు కోసం జీవించిన ఆమె జ్ఞాపకం చదువు కోసం శ్వాసించే పిల్లల మధ్య ఉండాలి అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఆశ్రమ నిర్వాహకులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జమ్ములపాలెంలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మండలంలోని చెరువు జమ్ములపాలెం గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని చైర్మన్‌గా చెన్నుపాటి కిషోర్‌తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరణం బలరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం కేసులో జిల్లా కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అక్టోబర్ నెల - 2020 సంవత్సరంలో కేంద్రంలోని బిజెపి నాయకులు రాహుల్ గాంధీని అకారణంగా దూషించడాన్ని నిరసిస్తూ ఒంగోలు నగరం, సుందరయ్య భవన్ రోడ్డులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారని ఆరోపిస్తూ ఒంగోలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతలపై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో గురువారం ఉదయం రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్, రాష్ట్ర ఎస్సీ విభాగం కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జున రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, ఆదినారాయణ రెడ్డి, కొప్పోలు సుబ్బారావు,ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకోబు ఒంగోలులోని కోర్టుకు హాజరైయ్యారు.

# జిల్లాలోకి ప్రవేశించిన నాగార్జునసాగర్ నీరు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాల్లోని ఆల్మట్టి తుంగభద్ర జూరాల జలాశయాలు నిండడంతో అక్కడి నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేయడంతో శ్రీశైలం ప్రాజెక్టు కూడా నిండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు విడుదల కావడంతో ఖరీఫ్ సీజన్ కు నీరు విడుదల చేశారు. ఈ నీరు గురువారం ప్రకాశం జిల్లాలో ప్రవేశించాయి దీంతో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులంతా విద్యుత్ మోటార్ బావులు కింద వరి నార్లు పోసు కునేందుకు సమాయత్తమవుతున్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ముందుగా సాగర్ నీరు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు కొంతమేర సేద్యానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా నాగార్జునసాగర్ కాలువ కింద వరి వెంటనే అదిరి శాతం రైతులు పండిస్తుంటారు అందులో భాగంగానే మిరప, పత్తి మొక్కజొన్న లాంటి పేర్లు కూడా వేస్తుంటారు ఈ సంవత్సరం మిరప సాగు తగ్గించి రైతాంగం అంతా మొక్కజొన్న సాగుపై మొగ్గు చూపుతున్నారు కారణం మిరప సాగు కు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినప్పటికీ వచ్చిన దిగుబడికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో మొక్కజొన్న మినుము లాంటి పైర్లు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సాగర్ నీరు విడుదల చేసిన వెంటనే ముఖ్యంగా తాగునీటి కోసం అని చెప్పి సమ్మర్ స్టోరీ ట్యాంకులకు దూపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి, ఒంగోలు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నిండిన తర్వాత జిల్లాలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, కురిచేడు, దర్శి ప్రాంతాలకు సాగునీరుగా విడుదల చేసేవారు కానీ ఈ ఏడాది ముందుగానే ఖరీఫ్ సీజన్‌కు నీరు విడుదల చేయడం పట్ల రైతుల ఆనందోత్సాహంతో సేద్యానికి సిద్ధమయ్యారు.



## కర్లపాలెం పోలీస్ స్టేషన్‌కు రెడ్ క్రాస్ అభినందనలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికైన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు స్థానిక ఎస్ఐ రవీందర్‌కు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడు తూ శాంతియుతమైన సమాజము, ఆరోగ్యవంతమైన సమాజానికి రెడ్ క్రాస్ కృషి చేస్తుందని, అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుటలోనూ, దోపిడీ సొమ్ము రికవరీ లోను కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఆదర్శంగా నిలిచిన అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర గారిని రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం. పరమానంద కుమార్, పి. ధనుంజయరావు, బి రాజేష్ పాల్గొన్నారు.




## పాఠశాలలో శక్తి బృందం అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ బృందం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో శక్తి ఉమెన్ ఎస్సై అనిత జమ్ములపాలెం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలపై వివరించడంతో పాటు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై విద్యా నైతికత, భద్రతపై అవగాహన కల్పించారు. పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఎలా సహాయం కోరవచ్చో ప్రత్యక్ష ఉదాహరణలతో తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యంగులకు 2న వైద్యపరీక్షలు

కర్లపాలెం, మేజర్ న్యూస్. దివ్యంగులకు ఆగస్టు 2 న బాపట్ల మున్సిపాల్ హైస్కూల్ లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అలంకో సంస్థ వారిచే మెడికల్ క్యాంపు జరుగుతుందని భవిత స్కూల్ ఉపాధ్యాయరాలు ఎన్ లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ క్యాంప్ లో 18 సంవత్సరాల లోపు దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉపకరణాలు అందించటం జరుగుతుంది. ఈ అవకాశాన్ని కర్లపాలెం మండలంలోని దివ్యాంగులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంప్ కు హాజరయ్యే దివ్యాంగులు ఆధార్, సదరన్, రేషన్ కార్డు జిరాక్స్ లతో పాటు రెండు పాస్ పోర్ట్ ఫొటోలు తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకై భవిత స్కూల్ టీచర్లను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ దాతల ద్వారా సేకరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు, హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి 5 వేల రూపాయలు ఖర్చు చేసి 10 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. దాత పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మెటీరియల్స్ ను సద్వినియోగపరచుకోవాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థి దశలో సామాజిక స్పృహ అలవర్చుకొని జీవితం లో తమకు చేతనైనంత సామాజిక సేవలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠ శాల చైర్మన్ సయ్యద్ రసూల్, ఉపాధ్యాయు లు రాజేంద్ర ప్రసాద్, పీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల విద్య పిల్లర్ లాంటిది



అద్దంకి మేజర్‌న్యూస్: ప్రాథమిక పాఠశాల విద్య విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పిల్లర్ లాంటిదని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అన్నారు. కాకానిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి విజయభాస్కర్ ఉద్యోగ విరమణ సందర్భంగా వీడ్కోలు సభ గురువారం జరిగింది. సభాహ్వానం ఇన్చార్జి హెచ్‌ఎం టి సాంబశివరావు, సభా అధ్యక్షత ఉపాధ్యాయులు డిఎం శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఉద్యోగ విరమణ చేస్తున్న గుడిపాటి విజయ భాస్కర్ మాట్లాడుతూ రిటైర్మెంట్ కేవలం ఉపాధ్యాయ సర్వీస్ కు మాత్రమేనని, బాలబలికులకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సంవత్సరము నుండి కాకానిపాలెం స్కూలుకు నూరు శాతం హాజరైన విద్యార్థిని విద్యార్థులకు తరగతికి ఒకరికి రెండువేలు చొప్పున ఐదు తరగతులకు ఐదుగురికి10,000 రూపాయలు ప్రతి ఏడాది తన తల్లిదండ్రులు మన్నం రాఘవమ్మ, హనుమయ్య ల జ్ఞాపకార్థం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం అద్దంకి పట్టణఅభివృద్ధి కమిటీ తరపున వారికి మెమెంటో అందించి గణంగా సత్కరించారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు విజయభాస్కర్ దంపతులను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పెంట్యాల పద్మజ,, ఎం సలోమి, మెల్లంపూడి చందు, ఎస్ కె మీరావలి,, సుబ్బారావు, ధనలక్ష్మి, సైదా, కిరణ్, వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ అద్దంకి, ముళ్ళమూరు, జె పంగులూరు, కొరిశపాడు, తాళ్లూరు మండలాల నాయకులు తో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మద్దులూరు ముసినదిలో విద్యుత్ మోటార్లు చోరీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు గ్రామ సమీపంలో గల ముసి వాగులో భగీరథ ఎత్తిపోతల పథకం కింద 2020 సంవత్సరంలో ఏర్పాటు చేసిన సుమారు 7,50,000 రూపాయలు వ్యయం కాగల మూడు విద్యుత్తు మోటర్లును గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ మోటార్ల ద్వారా స్థానిక చెరువులో తాగునీటి నిమిత్తం పంపింగ్ చేస్తారు. అయితే ప్రస్తుతం ఇవి వాడుకలో లేవు. గ్రామస్తులు ఈ మోటర్లు చోరీకి గురైనట్టు గురువారం ఉదయం గుర్తించారు. దీనిపై సంతనూతలపాడు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆదేశాల మేరకు ఏఎస్ఐ వెంకట్రావు చోరి జరిగిన ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు.

## నేడు ఎమ్మెల్యే ఆనందబాబు నూతన పెన్షన్ల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పింఛన్లను వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు భట్టిప్రోలు గ్రామంలో నూతనంగా మంజూరైన 36 మందికి రథం సెంటర్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో జరగనున్న సభలో కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమమునకు భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రద మొ నర్చవలసిందిగా సాయిబాబా కోరారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల రైతులు సాగు పనులు ముమ్మరంగా ఉన్నందున, అన్నిరకాల సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఏదైనా ఎరువులు దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టించినట్లైతే, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎరువుల డీలర్లు అవకాశాన్ని బట్టి కాకుండా భాధ్యతాయుతంగా వ్యవహరించాలని మండల వ్యవసాయ అధికారి క్వాలిటీ కంట్రోలర్ అధికారి బి.ప్రసాద్ రావు తెలిపారు. తూర్పు గంగవరంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.



## తాహసీల్దార్ పదవీ విరమణలో ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దారవీడు మండల తహసీల్దార్ పులి శైలేంద్ర కుమార్ పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ కరణం శివప్రసాద్ దశదినకర్మలో బలరాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పేరాల మాజీ కరణం రావుల శివప్రసాద్ బాబు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా చీరాల కొత్తపేటలోని రావి జయలక్ష్మి సుబ్బరాయుడు కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్ బాబు, తోట రోశయ్య, వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఫ్యాప్టో ధర్నా విజయవంతం చేయండి: ఎపిటిఎఫ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు రెండవతేదీ శనివారం ఒంగోలులో జరుగు ధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటిఎఫ్) మండలశాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఆర్‌సిని వెంటనే నియమించాలని 30శాతం మధ్యంతర భృతి, ఉద్యోగ ఉపాధ్యాయ బకాయిలు వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు మండలం ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఘనంగా సొసైటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని నందిరాజుతోట గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని సభ్యులు తాతా హరిచంద్ర ప్రసాద్, పల్లప్రోలు శంకర్రావు, కోకి హరిబాబు రెడ్డితో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంత శివసాంబి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల బాలకోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 6.30కి స్థానిక కార్యక్ర మాల్లో పాల్గొంటారు. రాత్రి 7.30కి కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 2న ఉదయం 8 గంటలకు ఒంగోలు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 10.30కి దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించు 'అన్నదాత సుఖీభవ పథకం' ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## గురుకుల బాలికల పాఠశాలలో 'దోమలపై సమరభేరి' అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫార్మసిస్ట్ ఎం.పి రత్నకుమార్ ఆధ్వర్యంలో సింగరకొండలోని బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో దోమలపై సమరభేరి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమ కాటు వాధ్యులపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. దోమ కుడితే డెంగ్యు, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువ్యాపుల వంటి వ్యాధులు సోకుతాయని తెలిపారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ, సిబ్బంది ఉన్నారు.

# మార్గదర్శకులుగా వ్యాపారులు ముందుకురావాలి: కలెక్టర్





**సూర్యప్రతినిధి, బాపట్ల**

పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి దిశానిర్దేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్, కటింగ్, పాలిషింగ్, చేపలు, రొయ్యల హేచరీలు, చేనేత, రిసార్ట్ యజమానులు, ఐటిసి అధికారులతో కలెక్టర్ మార్గదర్శకులుగా నమోదుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకు వచ్చారన్నారు. తెలుగు సమాజానికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అత్యధిక ధనవంతులు 10 శాతం ఎవరైతే ఉంటారో వారు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకురావాలనేది ప్రధాన ఉద్దేశ్యమన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేసి వారి ద్వారా మార్గ నిర్దేశం చేయడమైందన్నారు. ఎవరైతే ఆర్థికంగా నలిగిపోతున్నారో వారి అందరిని పేదరికం నుంచి బయట పడేయడానికి ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అన్నారు. దీనిలో అందరం భాగస్వాములై పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలన్నారు. ఎక్కడా బలవంతం లేదని, ఇలాగే చేయాలనే విధానం ఏమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాపట్ల జిల్లాలో నియోజకవర్గానికి సుమారు 10 వేలు బంగారు కుటుంబాలు చొప్పున 6 నియోజకవర్గాల కు గాను 60 వేల బంగారు కుటుంబాల నమోదుకు లక్ష్యంగా ఇచ్చారని తెలిపారు. చెరుకుపల్లిలో యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నానని, ఆ కుటుంబాలకు 65 మేలు సొంత డబ్బు ఇచ్చినట్లు తెలిపారు. హాజరైన వివిధ సంస్థల యజమానులు వారు బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారో తెలువపలసిందిగా కలెక్టర్ కోరారు.

ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేంరాజు, పిడి డిఆర్‌డి శ్రీనివాసరావు, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, మత్స్య శాఖ డిడి గాలి దేవుడు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ అమీర్ బాషా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిఎండిఐసి రామకృష్ణ, ఏడి మైన్స్ రామచంద్ర, వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మనం చేసిన సేవలే మనకు గుర్తింపును తెస్తాయి'





ఒంగోలు, మేజర్‌న్యూస్: మనం చేసిన సేవలే మనకు గుర్తింపు తీసుకువస్తాయని ఎన్.ఎం.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి అన్నారు. ఒంగోలు ఆర్టీసీలో 40 సంవత్సరాలు పనిచేసి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ గా గురువారం పదవీ విరమణ చేసిన శింగరాజు ప్రసాదరావు పదవీ విరమణ సభను ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు.

ప్రసాదరావు పదవీ విరమణ సభకు ప్రకాశం జిల్లాలోని 8 డిపోల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజీ అధ్యక్ష,కార్యదర్శులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ వై.ఎస్.ప్రసాద్, జోనల్ కార్యదర్శి తులసి శ్రీనివాసరావు, రీజనల్ అధ్యక్షుడు ఆర్.అంజయ్య, సీసీఎస్ సభ్యుడు కె.శివశంకరరావు, ఎన్ఎంయూ గౌరవ అధ్యక్షుడు బచ్చల శివప్రసాద్,ఒంగోలు డిపో అధ్యక్షుడు సీహెచ్ కృష్ణారెడ్డి, సెక్రటరీ ఎన్.వి.శివకుమార్, జోనల్ కమిటీ సభ్యులు, రీజనల్ కమిటీ సభ్యులు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు మొత్తం 600 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న ఎన్.ఎం.యు నేతలు యూనియన్‌కు ప్రసాదరావు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఎన్నో పదవులు ఇస్తామన్నా జిల్లాలో యూనియన్ పటిష్టత కోసం పనిచేసిన ప్రసాదరావు సేవలు చిరస్మరణీయమన్నారు. 1986 కండక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ప్రసాదరావు ఏడీసీ, కంట్రోలర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా తన ఉద్యోగ విధులను ఎంతో అంకిత భావంతో సమర్థంగా నిర్వర్తించారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ప్రసాదరావు అన్నారు. ప్రసాదరావు, శ్రీదేవి దంపతుల శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు, మిత్రులు ప్రసాదరావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ, పదవీ విరమణ సభకు వచ్చిన యూనియన్ నేతలకు, కార్మికులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తన సుధీర్ఘ ఉద్యోగ జీవితంలో తనకు సహకారం అందించిన అధికారులకు, యూనియన్ నేతలకు, కార్మిక సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌ను కలిసిన టిడిపి నేతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పలుగ్రామాల్లో రెవెన్యూ భూసమస్యలకు సంభందించిన సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ను మండల టిడిపి నాయకులు పలువురు విన్నవించారు. గురువారం తహశీల్దార్ హుస్సేన్ ను మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో టిడిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండలంలో రేగులచెలక వెబ్ ల్యాండ్ పునరుద్దరణ అదేవిధంగా వెనుకబడిన కులాల ధ్రువీకరణ గెజిట్, ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన భూములకు సంభందించిన డి.కె రిజిస్టర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని



తెలిపారు. మండలంలో రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ హుస్సేన్‌ను టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారును కలిసినవారిలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు పావలి తిరపతయ్య (పెద్దాయన), కుక్కా తిరపతయ్య, యస్.సి.మాల కొండయ్య, పునుగుపాటి రవికుమార్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), యేసురత్నం, టి.యల్.నారాయణ, వెంకటకొండయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు

- డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి
- పలు ఏఆర్టీ, ఫర్టిలిటి సెంటర్‌లు తనిఖీలు చేసిన జిల్లా వైద్య అధికారులు



చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిబంధనలను ఏఆర్‌టి, ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.విజయలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోఆమె చీరాల పట్టణంలోని ఏఆర్‌టి అండ్ సరోగసి లెవెల్ టు ప్రీతి ఫెర్టిలిటీ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా కేంద్రంలోని ఐవీఎఫ్ చికిత్సల నిర్వహణ, వైద్య సిబ్బంది నైపుణ్యం, అవసరమైన ఆధునిక వైద్య పరికరాల వినియోగం, సదుపాయాల ప్రాప్యత, రిజిస్టర్ల నిర్వహణ, ఇతర నిబంధనలు పాటించే తీరును సమీక్షించారు. కేంద్రం అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఎఆర్‌టి) చట్టానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో నడవాల న్నదే తనిఖీ ముఖ్య ఉద్దేశమని ఆమె స్పష్టంచేశారు. చట్టబద్ధంగా కేంద్రాలు పనిచేయాలని, లైసెన్స్, రిజిస్ట్రేషన్లు, చికిత్సల సమాచారం, రోగుల గోప్యత వంటి అంశాలలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే వెంటనే సరిదిద్దుకోవాలని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా, పూర్తిగా చట్టబద్ధంగా కేంద్రాలు నడవాలని జిల్లా ఆరోగ్యశాఖ స్పష్టం చేస్తోంది. ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంఈఓ బి.మరి యమ్మ, డిప్యూటీ హెచ్ఈఓ మాధవి, వైద్యాధికారి డా.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. కేంద్ర నిర్వాహకులకు అవసరమైన పలు సూచనలు అందజేశారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.గుడిపాడు గ్రామ సచివాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కు చట్టంపై పి.ఐ.ఓ అప్పి లేటే అథారిటీ సమాచార హక్కు చట్టంలో నిబంధనలపై సచివాలయం కార్యదర్శి జ్యోతి వివరించారు. ప్రభుత్వంపై ప్రజలకు ఈ చట్టం ద్వారా మెరుగైన అభివృద్ధికి పాలన పారదర్శకత లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు రెవెన్యూ అధికారి రవికుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్టీ కాలనీలో నేర నియంత్రణపై అవగాహన కార్యక్రమం

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని పిట్టువారిపాలెంలో చందోలు ఎస్సై వెంకట శివకుమార్ ఎస్టి కాలనీ గ్రామస్తులకు నేర నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు దారిన పట్టకుండా గ్రామస్తులు అందరూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వాడకంపై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి సంఘవిద్రోహక అవాంఛనీయ చర్యలు చేపట్టడానికి వీలు లేదని ఎస్సై తెలిపారు. అదేవిధంగా సెల్ ఫోన్ మూలంగా ఎక్కువగా సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరాలపై అందరూ దృష్టి సారించాలని ప్రజలకు వివరించారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జిలానీ ఉద్యోగ విరమణ సభ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయుడుగా పనిచే స్తున్న షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని భాష పదవీ విరమణ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్ నుండి భారీ ర్యాలీతో పూర్వ విద్యార్థులు గ్రామస్తులు సన్మాన సభకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. సన్మాన మహెూత్సవ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సాయి కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు చాపల వంశీకృష్ణ బేస్తవారిపేట ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి పాల్గొన్నారు. మాట్లాడుతూ జిలాని పాఠశాలలో అందించిన విద్యా సేవలు ఎంతో గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరూ డ్యూటీ నిర్వహిస్తారని నిబద్ధతతో బాధ్యతాయుతంగా చేసినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు గ్రామస్తులు ఊరేగింపుగా ఒక ఉపాధ్యాయుడిని తీసుకుని రావడం గర్వ కారణం అన్నారు. జీవితాంతం గుర్తింపు ఉంటుందన్నారు. వారి దంపతులను పలువురు ఉపాధ్యాయులు బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ హరిబాబు హెచ్ఎంలు సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీదేవి ఏపీటీఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు స్వాగతం పలికిన గ్రామస్తులు, జేఏసీ, వామపక్ష పార్టీ నేతలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడులో భూ సేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగస్వాములైన రామకృష్ణా పురానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, ఈ నెల 26న రిమాండ్‌కు పంపించిన మహిళలు గురువారం బెయిల్‌పై విడుదలై కరేడు రామకృష్ణపురంనకు వస్తున్న సందర్భంగా ఉద్యమకారులకు రామకృష్ణాపురం బ్రిడ్జి వద్ద కరేడు గ్రామస్తులు, జేఏసీ, వామపక్ష పార్టీల నేతలు వందలాది మంది పూలమాలలు వేసి స్వాగతం పలికారు. కరేడులో ఉద్య మకారులపై ప్రభుత్వ నిర్బంధకాండను ఆపాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అజిత్ రెడ్డి, మిరియం శ్రీనివాసులు, మాల కొండా రెడ్డి, జయరామి రెడ్డి, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్.మోహన్, రామకృష్ణాపురం సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయవృత్తిలో మహబూబ్ ముంతాజ్ ఆదర్శం

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజాభివృద్ధికి ఉన్నత విద్యను భోదించి వివిధరంగాల్లో రాణించేలా కృషిచేస్తున్న ఉపాధ్యాయవృత్తికి వన్నెతెచ్చిన ప్రధానోపాధ్యాయురాలు షేక్ మహబూబ్ ముంతాజ్ ఉద్యోగజీవితం ఆదర్శనీయమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. కనిగిరి మండలం ఏరువారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి పదవీ విరమణ చేయుచున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సతీమణి ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ పదవీ విరమణ వేడుకలు గురువారం కనిగిరి యం.బి.ఆర్ పంక్షన్ హాలు నందు నిర్వహించారు. పదవీవిరమణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ విధులపట్ల అంకితభావంతో పనిచేసి ప్రజల అభిమానాన్ని చూరగొంది ఎంతోమంది విద్యార్థులను వివిధ రంగాల్లో రాణించేలా కృషి చేసి సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన మహబూబ్ ముంతాజ్ ఉపాధ్యాయవృత్తిలో అందించిన సేవలు అభినందనీ యన్నారు. శేషజీవితం ప్రశాంతంగా గడపాలని అన్నారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ అబ్దుల్ గఫార్ దంపతులను కదిరి బాబురావు ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్మికుల జీతాల పెంపుతో అదనపు భారం: కమిషనర్



అద్దంకి, మేజర్‌న్యూస్: రూ.1.25 కోట్లతో ఐదు వార్డుల్లో అభివృద్ధి పనులకు ఆమోదం పురపాలక సంఘంలో పని చేస్తున్న 30 మంది కార్మికుల జీతాలు పెంపుతో ఏడాదికి అదనంగా రూ.14.40లక్షల అదనపు భారం పడుతుందని కమిషనర్ డి రవీంద్ర అన్నారు. పురపాలక సాధారణ సమావేశం చైర్పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షత గురువారం జరిగింది. అజెండాలో పొందుపరిచిన మొత్తం 20 అంశాలను ఆర్ ఐ అర్జునరావు చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. ఇందులో 10, 13వ వార్డు కౌన్సిలర్లు కొమ్మాలపాటి సుధీర్, కొణిజేటి విజయలక్ష్మి మాట్లాడుతూ కార్మికుల్లో నైపుణ్యం కలిగిన వారి వద్ద నుంచి అర్హత పత్రాలు స్వీకరించి, వారికి అదనపు జీతం వచ్చే విధంగా చేయాలని సూచించారు. కమిషనర్ డి. రవీంద్ర మాట్లాడుతూ నైపుణ్యం గలిగిన కార్మికుల అర్హతలను పరిశీలించిన తరువాత ఆప్కాస్‌కు ప్రతిపాదనలు పంపుతామని, అక్కడి నుంచి అనుమతి రాగానే అలాంటి కార్మికులకు జీతాలు పెరిగే అవకాశం ఉందన్నారు. నాగులపాడు రోడ్డులో సిమెంట్లు కాలువ నిర్మాణానికి రూ.40 లక్షలు, 7వ వార్డులో రూ.11 లక్షలు, 8వ వార్డులో రూ.11లక్షలు, 18వ వార్డులో రూ.30 లక్షలు, 19వ వారులో రూ.30లక్షలతో నిర్మాణానికి ఆమోదం తెలిపారు. మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా కాలువకటపై 75 మంది నిర్వాసితులకు శింగరకొండపాలెం సమీపంలో ప్లాట్లు కేటాయించుట, అభివృద్ధి పనులకు గాను రూ. 10 లక్షల అంచనాలకు ఆమోదించారు. దీంతో తెదేపా కౌన్సిలర్లు జోక్యం చేసుకుని గత వైకాపా ప్రభుత్వంలో ఎందుకు పూర్తిచేయలేదంటూ వాదోపవాదనలు చేసుకున్నారు. అయితే వీరి వాగ్వివాదాలను పట్టించుకోకుండా సభను ముగించడం విశేషం.



## మున్సిపల్ చైర్మన్‌ను కలసిన రెడ్ క్రాస్ సభ్యులు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మునిసిపల్ నూతన చైర్మన్ మించాల సాంబ శివ రావును రెడ్ క్రాస్ నూతన చైర్మన్ బూదరాజు శశి కిరణ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు గురువారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలకు కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు రెడ్ క్రాస్ ప్రతినిధులకు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చీరాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రచ్చబండ జయప్రదం చేద్దాం: ఉయ్యూరు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమం నేడు సాయంత్రం జరుగునని అనంతరం ఖాజీపాలెం గ్రామంలోని కప్పల వారి పాలెం లో నిర్వహించనున్నామని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఉయ్యూరు లీల శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బాపట్ల మాజీ శాసనసభ్యులు, పీఏసీ సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కోన రఘుపతి విచ్చేయుచున్నారు. కావున మండలంలోని రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు అన్ని విభాగలకు సంబంధించి రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మండల యూత్ గ్రామ యూత్ ,ఆయా గ్రామల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీల సభ్యులు, నాయకులు కార్యకర్తలు కోన అభిమానులు తప్పక హాజరు కావాలని కోరారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ గేట్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట ఏఎస్ఐ రామయ్య, సిబ్బంది ఉన్నారు.